గడువు దాటితే అపరాధ రుసుం

- ఆస్తిపన్ను చెల్లింపునకు ఈ నెలాఖరుతో ముగియనున్న గడువు
- ఇప్పటివరకు 21వేల మందికి డిమాండ్ నోటీసులు

నల్లగొండ టూటౌన్: మున్సిపాలిటీల్లో ప్రతి ఆరు నెలలకు సంబంధించిన ఆస్తి పన్ను మొదటి మూడు నెలల్లోగా చెల్లించాల్సి ఉంటుంది. ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు ఆరు నెలల ఆస్తి పన్నును జూన్ నెలాఖరులోగా చెల్లించాలి. అక్టోబర్ నుంచి మరుసటి ఏడాది మార్చినాటికి సంబంధించిన ఆరు నెలల ఆస్తి పన్నును డిసెంబర్ నెలాఖరులోగా చెల్లించాలి. గడువులోగా ఆస్తి పన్ను చెల్లించని వారికి అపరాధ రుసుం విధిస్తారు. భవన యజమానులు అపరాధ రుసుం పడకుండా ఉండాలంటే ఈనెల 30లోగా ఆస్తి పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

నీలగిరిలో 43వేల భవనాలు

నీలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 48 వార్డుల్లో వాణిజ్య, నివాస భవనాలు కలిపి 43వేల వరకు ఉన్నాయి. సంవత్సరానికి ఆస్తి పన్ను డిమాండ్ రూ.18 కోట్లకు పైగానే ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముందస్తు పన్ను రాయితీలో భాగంగా గత ఏప్రిల్‌లో ఒక్క నెలలోనే రూ.7.60 కోట్లు వసూలు చేశారు. మిగిలిన రూ.10 కోట్ల ఆస్తి పన్ను వసూలు చేస్తున్నటికీ ఇప్పుడు అంత సీరియస్‌గా జరగడం లేదు. ఆస్తి పన్ను చెల్లించాలని కోరుతూ ఇటీవల మున్సిపల్ సిబ్బంది ఇంటింటికి తిరిగి డిమాండ్ నోటీసులు కూడా అందజేశారు. ముందస్తుగా చెల్లించిన వారు పోను 32 వేల మందికి డిమాండ్ నోటీసులు పంపిణీ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 21 వేల మందికి డిమాండ్ నోటీసులు ఇంటి యాజమానులకు పంపిణీ చేశారు. మిగతా వాటిని వారం, పది రోజుల్లో పంపిణీ చేయనున్నారు. కాగా.. భవన యాజమానులు ఎక్కువ మంది మార్చిలో చెల్లించవచ్చనే ఆలోచనలో ఉంటున్నారు. గతంలో ఆన్‌లైన్ వ్యవస్థ లేని సమయంలో స్థానిక మున్సిపల్ సిబ్బంది పన్ను బకాయిపై అపరాద రుసుం వేయకపోవడంతో ఇప్పుడు కూడా భవన యాజమానులు అదే విధానం ఉందనే ఆలోచనలో ఉంటున్నారు. ఆన్‌లైన్ వ్యవస్థ వచ్చిన తరువాత ఒక్క రూపాయి కూడా తేడా రావడానికే వీలు లేదనే విషయాన్ని గ్రహించడం లేదు. ఈనెల 30లోగా చెల్లించని వారికి జూలై నెలలో గత మూడు నెలలకు సంబంధించిన ఆస్తి పన్నుపై రూ.100కు రూ.2చొప్పున వడ్డీ పడనుంది.



ఈ నెలాఖరులోగా చెల్లించాలి



పట్టణ ప్రజలకు తమ ఆస్తి పన్ను ఈనెలాఖరులోగా చెల్లించాలి. మొదటి ఆరు నెలల ఆస్తి పన్నును జూన్ 30లోగా చెల్లిస్తే ఎలాంటి అపరాద రుసుం ఉండదు. పట్టణ ప్రజలు దీనిని గమనించి గడువులోగా ఆస్తి పన్ను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి.

– శివరాంరెడ్డి, మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్

క్లుప్తంగా

మంత్రి శ్రీహరికి సన్మానం



మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యేలు అనిల్‌కుమార్‌రెడ్డి, వీరేశం

నకిరేకల్: రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల, యువజన, మత్స్యశాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వాకిటి శ్రీహరిని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

జింక్ మాత్రల పంపిణీ

నల్లగొండ టౌన్: నల్లగొండలోని పానగల్ పీహెచ్‌సీలో సోమవారం డయేరియా నిర్మూలన ప్రచార కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మ మాట్లాడుతూ.. చిన్న పిల్లల్లో డయేరియా సమస్య వచ్చే అవకాశాలు ఉందని, ఐదు సంవత్సరాలలోపు పిల్లలున్న ప్రతి ఇంటికీ ఓఆర్ఎస్ ప్యాకెట్, జింక్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 30వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తిరుపతిరావు, డాక్టర్ శిల్ప, కృష్ణ, డీపీఓ విష్ణు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

తిప్పర్తి: మాడ్గులపల్లి సబ్‌స్టేషన్‌లో నిర్వహణ మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 8గంటల నుంచి 12గంటల వరకు తిప్పర్తి, ఇండ్లూరు, మామిడాల పరిదిలోని గ్రామాలకు త్రిఫేస్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ అధికారి సోమవారం తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

అసాధ్యాలను సుసాధ్యం చేసిన మోదీ

చండూరు: ప్రధాని నరేంద్రమోదీ దేశ సేవకుడిగా అసాధ్యాలను సుసాధ్యం చేశారని బీజేపీ జిల్లా కార్యదర్శి బొడిగ అశోక్‌గౌడ్ అన్నారు. బీజేపీ 11 ఏళ్ల పాలన పూర్తయిన సందర్భంగా సోమవారం చండూరులో సంకల్ప సభ నిర్వహించారు. కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, మండలాధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, పట్టణాధ్యక్షుడు పందుల సత్యంగౌడ్, జిల్లా నాయకులు నకిరేకంటి లింగస్వామి, సముద్రాల వెంకన్న, శ్రీహరి, యాదగిరి, ఆంజనేయులు, వెంకట్‌రెడ్డి, స్వామి, శంకర్, శ్రీధర్, విజయ్, ఓంకారం, నాగరాజు, సాగర్, ఓంకారం, రాంశెట్టి, వెంకటేశం, రాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

పనులు నిర్ణీత సమయంలో పూర్తిచేయాలి

మునుగోడు: లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించి, నిర్ణీత సమయంలో పూర్తిచేయాలని తహసీల్దార్ నరేష్, ఎంపీడీఓ విజయ భాస్కర్ కోరారు. సోమవారం మునుగోడు మండలంలోని ఇప్పర్తి, ఊకొండి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మాజీ సర్పంచ్‌లు బూడిద లింగయ్య యాదవ్, నడిపల్లి యాదయ్య, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ అన్వర్, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కేతేపల్లి: మండలంలోని కొర్లపహాడ్ గ్రామంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఆంగ్లమాధ్యమంలో ఫిజిక్స్ సబ్జెక్టు బోధించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మమత సోమవారం తెలిపారు. ఈనెల 19 తేదీలోగా పాఠశాలలో దరఖాస్తు సమర్పించాలని పేర్కొన్నారు. 21న డెమో, ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేస్తామని తెలిపారు.

అక్కెనపల్లి వాసికి డాక్టరేట్



ముద్దం శ్రీను

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి మండలం అక్కెనపల్లి గ్రామానికి చెందిన ముద్దం శ్రీను పీహెచ్‌డీ పట్టా పొందారు. ఆయన చేసిన నాగర్ కర్నూల్ జిల్లాపై మెలిసోపాలి పనాలజికల్ అధ్యయనానికి పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం పాలినాలజి, ప్లాంట్ సిస్టమెటిక్ ప్రయోగశాలలో డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి మార్గదర్శకత్వంలో ఆయన పరిశోధనలు చేశారు.

అటవీ సంపదను కార్పొరేట్‌కు అప్పగించేందుకు కుట్ర

నకిరేకల్: అటవీ సంపదను బహుళ జాతి, కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు కేంద్రం కుట్రలు చేస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఆరోపించారు. సోమవారం నకిరేకల్‌లోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన పార్టీ మండల కార్యదర్శులు సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి, మావోయిస్టులతో శాంతిచర్చలు జరపాలన్నారు. ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు కందాల ప్రమీల అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, నాయకులు బొజ్జ చిన వెంకులు అవిశెట్టి శంకరయ్య, పింజర్ల సైదులు, చిట్టా సరోజ, చింతపల్లి లూర్దుమారయ్య, వెంకటేశ్వర్లు, మక్కా బుచ్చిరాములు, డెంకల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫ్యూచర్ ప్లాన్‌తో కారు తీసుకురావడం అభినందనీయం



కారును లాంచ్ చేస్తున్న రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ శ్రీవాణి

నల్లగొండ టూటౌన్: కొత్త ఫీచర్లతో టాటా కంపెనీ వారు మధ్య తరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండే ధరలకు కారును మార్కెట్‌లోకి తీసుకురావడం అభినందనీయమని రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ వాణి అన్నారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని టాటా షోరూంలో ఫ్యూచర్ ప్లాన్‌తో రూపొందించిన కొత్త కారును మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో టాటా కంపెనీ కార్లు తయారు చేయడం ద్వారా వినియోగదారులకు చేరువ అవుతోందన్నారు. కార్యక్రమంలో వీవీసీ, వీఆర్ఏ సంస్థల చైర్మన్ వీవీ రాజేంద్రప్రసాద్, డీలర్ విక్రమ్ ఆదిత్య, టీఎస్ ప్రవీణ్, సేల్స్ డీజీఎం శరత్‌కుమార్, సర్వీస్ ఏజీఎం విజయ్‌చందర్‌రెడ్డి, యాకుబ్, సైదులు, రాకేష్, రవీందర్, సతీష్, నాగరాజు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి మండలం మాండ్ర గ్రామానికి ఏర్పుల ఉపేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అతడి బాల్య మిత్రులు, 10వ తరగతి, ఇంటర్మీడియేట్ మిత్ర బృందం బాధిత కుటుంబానికి రూ.85 వేల ఆర్థికసాయాన్ని సోమవారం అందజేశారు. వారిలో రాజశేఖర్, వెంకన్న, రామలింగయ్య, సైదులు, మహేందర్‌రెడ్డి తదితరులున్నారు.

పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇవ్వాలి



నల్లగొండలో ఆర్డీఓ అశోక్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎల్లారెడ్డిగూడెం వాసులు

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడేనికి చెందిన సీలింగ్ భూమిలో బాధితులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించాలని కోరుతూ సోమవారం నల్లగొండలో ఆర్డీఓ అశోక్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఎల్లారెడ్డిగూడెంలోని 399, 411, 414, 415, 425, 246, 444 సర్వే నంబర్లలో ప్రభుత్వ భూమిని గత 40, 50 ఏళ్ల క్రితం భూమిలేని దళిత, బడుగు, బలహీన వర్గాల వారికి ఎకరం చొప్పున 69 మందికి అప్పటి ప్రభుత్వం అసైన్మెంట్లో పెట్టి వీరికి భూమి పంచడం జరిగిందని వివరించారు. నాటి నుంచి నేటి వరకు రైతులే ఆ భూమిని సెద్యం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, 2008లో రాజీవ్ స్వగృహ పేరుతో రైతులను మభ్యపెట్టి పాస్ పుస్తకాలను తీసుకున్నారని చెప్పారు. తమకు పాస్ పుస్తకాలు అందించి రైతు బంధు, రైతు బీమా వర్తించేలా చూడాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో కుమ్మరి శంకర్, గాదే నర్సింహ, దండు రవి, నాగరాజు, శ్రీను, శంకర్, శంకరయ్య, సత్యనారాయణ, సైదులు, వాడపల్లి నవీన్, గంధం లింగయ్య, ఎల్లమ్మ, శంకర్, గంగాదేవి, శశంకర్, సత్తయ్య, లింగయ్య, వెంకన్న, రమేష్ తదితరులున్నారు.

అమ్మ మాట- అంగన్‌వాడీ బాట



నల్లగొండ టౌన్: అమ్మమాట - అంగన్‌వాడీ బాట ర్యాలీలో పాల్గొన్న సీడీపీఓ హరిత

నల్లగొండ టౌన్: అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు విద్యాబుద్ధులు నేర్పించడం జరుగుతుందని సీడీపీఓ హరిత అన్నారు. నల్లగొండలోని ఎన్జీకాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం అమ్మ బాట–అంగన్‌వాడీ బాట నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీదేవి, పార్వతి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించాలి

కనగల్ : ఐదేళ్లలోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఎంపీఓ సుమలత అన్నారు. అమ్మ మాట అంగన్‌వాడి బాటలో భాగంగా సోమవారం కనగల్‌లో అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో ఆమె అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో మంజుల, సంధ్య, మమత పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

మర్రిగూడ: మండలంలోని యరగండ్లపల్లి, ఖుదాబక్షపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడి కేంద్రాల్లో సోమవారం అమ్మ మాట - అంగన్‌వాడీ బడిబాట నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్‌వైజర్‌లు ఎం.శ్రీలత, ఎస్.యశోధలు చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు విఘ్నేశ్వరి, విజయలక్ష్మి, సుగుణ పాల్గొన్నారు.

చిట్యాల మండలంలో..

చిట్యాల: మండలంలోని వనిపాకల, నేరడ, ఏపూరు గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సోమవారం అక్ష్యరాభ్యాసం చేయించారు. అనంతరం ఎగ్ బిర్యానీ అందజేశారు. కార్యక్రమాల్లో ఐసీడీయస్ సూపర్‌వైజర్‌లు సునిత, ప్రధానోపాధ్యాయులు అంజయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, అంగన్‌వాడి టీచర్‌లు మేడి జానకమ్మ, ఎస్.హంసమ్మ, డి.ధనలక్ష్మీ, పి.అలివేలు, మంగమమ, సుజాత, జ్యోతి పాల్గొన్నారు.

న్యాయమైన పరిహారమివ్వాలి



అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు విన్నవిస్తున్న వట్టిమర్తి గ్రామస్తులు

నల్లగొండ, చిట్యాల: మండలంలోని వట్టిమర్తి గ్రామంలో బ్రహ్మణవెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు కుడి కాలువ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు తమకు న్యాయమైన పరిహారం చెల్లించాలని కోరుతూ నల్లగొండలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌ను సోమవారం కలిశారు. భూములకు బహిరంగ మార్కెట్‌లో రూ.కోటికిపైగా విలువ ఉందని తెలిపారు. సర్వే అనంతరం కోల్పోనున్న భూములకు సంబంధించి పరిహారం ఇప్పించేందుకు రైతులకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

విద్యార్థులకు బ్యాగుల అందజేత

చిట్యాల: చిట్యాల మున్సిపాలిటీ శివనేనిగూడెం(ఒకటవ వార్డు)లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థి యూని అడ్వైజర్ సీఈఓ కన్నెబోయిన బాలు యాదవ్ ఏర్పాటు చేసిన స్కూల్ బ్యాగులను సోమవారం అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు బండ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించాలని కోరారు. విద్యార్థులకు బ్యాగులను అందజేసిన బాలుయాదవ్‌ను అభినందించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రాములమ్మ, ఉపాధ్యాయులు నర్రా నరేందర్‌రెడ్డి, గంగుల కృష్ణ, కొప్పుల ఉపేందర్, గ్రామస్తులు కన్నెబోయిన చంద్రయ్య, లక్ష్మమ్మ, సహదేవులు, కృష్ణయ్య, శ్రీశైలం, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు పంపిణీ

మర్రిగూడ: మండలంలోని దామెరభీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సోమవారం ప్రధానోపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం యూనిఫాం, నోట్, పాఠ్యపుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజులత, కొండ శ్రీనివాస్, మీనా తదితరులు పాల్గొన్నారు.

☛ వచ్చేనెల 9న గ్రామీణ హర్తాళ్

కట్టంగూర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చేనెల 9న గ్రామీణ హర్తాళ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ అయిలయ్య తెలిపారు. సోమవారం కట్టంగూర్‌లో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చినవెంకులు, జిల్లా ఉపాధ్యక్షుడు కత్తుల లింగస్వామి, జిల్లా కమిటీ సభ్యులు కల్లూరి కుమారస్వామి, బక్క బుచ్చిరాములు, డెంకెల లింగయ్య, మర్రి బక్కయ్య, సురేందర్ పాల్గొన్నారు.

☛ బడిబాట ర్యాలీ

నకిరేకల్ : మండలంలోని బాబా సాహెబ్ గూడెంలో సోమవారం ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడి బాట ర్యాలీ నిర్వహించారు. తమ పిల్లలను మన ఊరి పాఠశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల హెచ్‌ఎం శ్రీవాణి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ లాస్య, ఉపాధ్యాయురాలు పారిజాత, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు లతీఫా, లలిత పాల్గొన్నారు.

☛ బీఆర్ఎస్ నాయకుడు మృతి

మర్రిగూడ: బీఆర్ఎస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు నూన్సావత్ గోపినాయక్ (44) ఆదివారం మృతిచెందాడు. మర్రిగూడ మండలంలోని రాజాపేటతండాకు చెందిన గోపినాయక్ వ్యక్తిగత పనుల నిమిత్తం మూడు రోజుల క్రితం హైదరాబాద్ వెళ్లాడు. ఆదివారం రాత్రి కూకట్‌పల్లి వద్ద నడుచుకుంటూ వెళ్తుండగా కిందపడ్డాడు. ఆస్పత్రికి తరలించేలోపు మృతిచెందాడు. ఆదివారం ఫిట్స్ రావడంతో మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. సోమవారం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

☛ సన్మాన సభకు తరలిరావాలి

మర్రిగూడ: హైదరాబాద్‌లోని నాగోల్‌లో ఈనెల 19న వికలాంగుల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగకు నిర్వహించే సన్మాన సభకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి వికలాంగులు అధిక సంఖ్యలో తరలిరావాలని వీహెచ్‌పీఎస్ మండల కార్యదర్శి మేతరి రాములు కోరారు. సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దశరథ, అంజి, ముద్దం నరసింహగౌడ్, లింగయ్య, శ్రీను, సత్తయ్య, తుప్పరి సత్యం పాల్గొన్నారు.

☛ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

తిప్పర్తి: అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని తిప్పర్తి మండలంలోని సర్వారం గ్రామస్తులు సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇటీవల సుమారు 40 ఇళ్లు మంజూరైనప్పటికీ ఎక్కువగా ఇళ్లు, ఆర్థికంగా ఉన్నవారికే మంజూరు పత్రాలు ఇచ్చారని అన్నారు. నిజమైన లబ్దిదారులకు మంజూరు చేయాలని కోరారు.

రైతుల మేలు కోసమే రైతు నేస్తం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్: చందుపట్లలోని రైతు వేదికలో సీఎం వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షిస్తున్న ఎమ్మెల్యే వీరేశం



కొంపల్లి రైతు వేదికలో నిర్వహించిన సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎమ్మెల్సీ సత్యం

నకిరేకల్: రైతుల మేలు కోసమే రైతు నేస్తం కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. రైతు నేస్తంలో భాగంగా నకిరేకల్ మండలంలోని చందుపట్ల, టేకులగూడెం, స్థానిక నిమ్మ మార్కెట్‌లోని రైతు వేదికల్లో సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌ను ఆయన అధికారులు, రైతులతో కలిసి వీక్షించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి డాక్టర్ కిరణ్‌కూమార్, తహసీల్దార్ జమురుద్దీన్, ఎంపీడీఓ చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ ఇన్‌చార్జ్ ఏడీఏ జానిమియా, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, ఏఈఓ లింగయ్య పాల్గొన్నారు.

పంటల మార్పిడితో అధిక దిగుబడి

మునుగోడు: రైతులు తమ వ్యవసాయ భూముల్లో ప్రతి ఏటా ఒకే పంట సాగుచేయకుండా పంటల మార్పిడి చేసుకుంటే అధిక దిగుబడి సాధించవచ్చని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. కొంపల్లి, మునుగోడు రైతు వేదికల్లో సోమవారం పంటల సాగుపై సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. పంటలు సాగుచేసే విధానంపై ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పద్మజ, ఏఈఓలు పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో రైతు నేస్తం

కనగల్: మండలంలోని కనగల్, పగిడిమర్రి, చిన్న మాదారం గ్రామాల్లోని రైతు వేదికల్లో సోమవారం రైతు నేస్తంపై సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కనగల్ రైతు వేదికలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుబ్బారావు, తహసీల్దార్ పద్మ, ఎంపీడీఓ జయరాం, ఏఓ బెజవాడ అమరేందర్ గౌడ్, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, ఎంపీఓ సుమలత, గోలి నర్సిరెడ్డి, పోషమల్ల లింగయ్య, బోగరి రాంబాబు, మెరుగు శివయ్య, గోగు యాదయ్య నెలగందరాశి ముత్తయ్య, ఏఈఓలు పాల్గొన్నారు.

తిప్పర్తి: రైతు నేస్తంలో భాగంగా తిప్పర్తి మండలంలోని దుప్పలపల్లి, మామిడాల, తిప్పర్తి రైతు వేదికలో సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌ను ఏర్పాటు చేశారు. దుప్పలపల్లి రైతువేదికలో నల్లగొండ ఆర్డీఓ అశోక్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్, ప్రత్యేకాధికారి చాయాదేవి, ఏఓ సన్నిరాజు, తిప్పర్తి రైతు వేదికలో తహసీల్దార్ పరుశురాం, మామిడాలలో ఎంపీడీఓ వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

కేతేపల్లి: రైతునేస్తం ప్రారంభోత్సవంలో భాగంగా సోమవారం కేతేపల్లి మండలంలోని కేతేపల్లి, ఇప్పలగూడెం, భీమారం గ్రామాల్లో గల రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన సీఎం వీడియో కాన్ఫరెన్స్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు వీక్షించారు. కార్యక్రమంలో ఎన్‌డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్త మంజుల మాధవరెడ్డి, డైరెక్టర్లు ఎస్‌కే.లతీఫ్, బయ్య ముత్తయ్య, మండల ప్రత్యేకాధికారి హరీష్, తహసీల్దార్ ఎంఏ సత్తార్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏఓ పురుషోత్తం, ఏఈఓలు బాలరాజు, ఉమేష్, నాగరాజు పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో గల రైతు వేదికలో సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులు, రైతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణనాయక్, ఏఓ గిరిబాబు, ఏఎంసీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడు గుత్తా యాదగిరిరెడ్డి, కాటం వెంకటేశం, పల్లపు బుద్దుడు పాల్గొన్నారు.

మర్రిగూడ: మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం రైతు నేస్తంలో భాగంగా సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్‌యాదవ్, ఏఓ సాహస్, ఏఈఓ విజయ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

నీట్ కళాశాలలో సీటు ఇప్పించండి



కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థిని మనూష

మర్రిగూడ: ఇంటర్‌తోపాటు నీట్ కోచింగ్ సౌకర్యం కలిగిన కళాశాలలో సీటు ఇప్పించాలని విద్యార్థిని గుండ్ల మనూష సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేసింది. లెంకలపల్లి గ్రామానికి చెందిన గుండ్ల మనూష తండ్రి పది సంవత్సరాల క్రితం గుండెపోటుతో మృతిచెందగా, తల్లి క్యాన్సర్‌తో బాధపడుతూ ఇటీవల మృతిచెందింది. తాను కూలీ పనులకు వెళ్తూ మర్రిగూడ ఆదర్శ పాఠశాలలో చదువుకుని పదో తరగతిలో 492 మార్కులు సాధించినట్లు తెలిపింది.

యోగా దినోత్సవంలో భాగస్వాములు కావాలి

నల్లగొండ టూటౌన్: యోగా దినోత్సవంలో ప్రజలు భాగస్వాములు కావాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈనెల 21న నల్లగొండ పట్టణంలోని ఎంవీఆర్ స్కూల్‌లో నిర్వహించే యోగా కార్యక్రమ పోస్టర్లను సోమవారం ఆమె ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీఓ అశోక్‌రెడ్డి, డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్, పతంజలి యోగా సమితి అధ్యక్షుడు నాగులపల్లి శ్యాం సుందర్, యోగా గురువులు కరుణాకర్, పున్న వెంకటేశ్వర్లు, భజరంగ్‌ప్రసాద్, సైదులు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మాంసం దుకాణాల తనిఖీ



తనిఖీలు చేస్తున్న మున్సిపల్ అధికారులు

చండూరు: చండూరు మున్సిపాలిటీలో చికెన్, మటన్ దుకాణాలపై మున్సిపల్ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. మాంసం విక్రయాల తర్వాత మిగిలిన వ్యర్థాలను రోడ్లుకు ఇరువైపులా పడేస్తున్నారని, ఎలాంటి అనుమతులు, శుభ్రత ప్రమాణాలు పాటించకుండా రోడ్డుకు ఇరువైపులా పెట్టి అమ్మకాలు నిర్వహిస్తున్న ఐదుగురు వ్యాపారుకు రూ.4వేల చొప్పున జరిమానా విధించినట్లు కమిషనర్ పుష్పలత తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

నకిరేకల్: కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న మహాధర్నా ప్రచార వాల్‌పోస్టర్‌ను సోమవారం నకిరేకల్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి వీరస్వామి, నాయకులు గజ్జి రవి, పుట్ట సత్యం, చెరుకు సైదులు, సైదిరెడ్డి, యానాల లింగారెడ్డి, వెంకటరమణ, జానపాటి దేవయ్య, నరేష్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

నకిరేకల్: కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి, కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నకిరేకల్‌లోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ జమురుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. ఆ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బొమ్మకంటి కోమరయ్య, రాష్ట్ర నాయకులు గోల్లాల సైదులు, పల్స యాదగిరిలు మాట్లాడుతూ.. ఆపరేషన్ కగార్ మొదలైనప్పటి నుంచి నేటి వరకు సాగుతున్న మారణ హోమంపై విచారణ జరిపించాలన్నారు. దండకారణ్యంలో దాగి ఉన్న లక్షల కోట్ల విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్రలో భాగంగానే ఆపరేషన్ కగార్ చేపట్టారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జి.సైదులు, బెల్లి నాగరాజు, బంటు రామలింగయ్య, భద్రయ్య, యానాల లింగారెడ్డి, మంగమ్మ, వెంకటేష్, గిరి, భిక్షం, మహేష్, రాజు పాల్గొన్నారు.

బస్సులో హ్యాండ్‌బ్యాగు మరిచిపోయిన ప్రయాణికురాలు

- తిరిగి అప్పగించిన ఆర్టీసీ సిబ్బంది

చిట్యాల: ఆర్టీసీ బస్సులో ప్రయాణికురాలు మర్చిపోయిన హ్యాండ్‌బ్యాగ్‌ను తిరిగి ఆమెకు అప్పగించి నిజాయితీ చాటుకున్నారు ఆర్టీసీ సిబ్బంది. వివరాలు.. చిట్యాల పట్టణానికి చెందిన మమత సోమవారం హైదరాబాద్ నుంచి చిట్యాలకు సూర్యాపేట డిపోకు చెందిన బస్సులో వచ్చింది. చిట్యాలలో బస్సు దిగిన ఆమె.. కొద్దిసేపటి తర్వాత తన హ్యాండ్‌బ్యాగ్ బస్సులోనే మరిచిపోయినట్లు గుర్తించింది. ఈ విషయాన్ని చిట్యాల బస్టాండ్‌లో కార్గో సర్వీస్ నిర్వహిస్తున్న పొలిమెర దశరథకు చెప్పగా.. ఆయన నార్కట్‌పల్లిలో బస్టాండ్‌లో కంట్రోలర్ పీబీ. చారికి విషయం చెప్పాడు. దీంతో బస్సు నార్కట్‌పల్లి బస్టాండ్‌కు చేరుకోగానే హ్యాండ్ బ్యాగ్‌ను కంట్రోలర్ చారి తీసుకుని తన వద్ద ఉంచుకున్నాడు. అనంతరం మమత నార్కట్‌పల్లి బస్టాండ్‌కు వెళ్లగా.. ఆమెకు హ్యాండ్‌బ్యాగ్‌ను అప్పగించాడు. ప్రయాణికురాలికి హ్యాండ్‌బ్యాగ్ అప్పగించి నిజాయితీ చాటుకున్న కంట్రోలర్ పీబీ.చారి, చిట్యాల కార్గో సర్వీస్ నిర్వాహకుడు పొలిమెర దశరథను పలువురు అభినందించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

రామగిరి(నల్లగొండ): కట్టంగూరు మండలం పరడ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పదో తరగతి పూర్వ విద్యార్థులు 26 సంవత్సరాల తర్వాత సోమవారం నల్లగొండలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. గురువుల పట్ల గౌరవంగా ఉంటూ విజ్ఞానాన్ని పొంది ఉన్నత జీవితంలో స్థిరపడడం హర్షణీయమన్నారు. ఉపాధ్యాయులు బోధించిన విద్యనే తమ అభివృద్ధికి దోహదపడిందని విద్యార్థులు అన్నారు. అలనాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంరెడ్డి, సత్యమయ్య, రమేష్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, యాదగిరి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు, ఉపాధ్యాయులకు పురస్కారాల అందజేత

నల్లగొండ టూటౌన్: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల పురస్కారాల వేడుకలను సోమవారం నల్లగొండ పట్టణంలోని టీఎన్‌జీఓస్ భవన్‌లో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అంబేద్కర్ అవార్డులు, గురువులకు వ్యాస మహర్షి అవార్డులను బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి అందజేశారు. అనంతరం అవార్డులు పొందిన విద్యార్థులను, గురువులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింత ముత్యాల్‌రావు, బీజేపీ పట్టణ టూటౌన్ అధ్యక్షుడు మిర్యాల వెంకటేశం, జిల్లా కోశాధికారి పకీరు మోహన్‌రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి పాల్గొన్నారు.



అవార్డులు అందుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు